RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
జులై : 26 శుక్రవారం సంపుటి : 28 సంచిక : 178


2లో

## ముటుకుల ఎస్ఎస్ ట్యాంకు పరిశీలించిన కలెక్టర్ అన్సారియా

## మంత్రి లోకేష్ వద్ద నియోజకవర్గ సమస్యలు ప్రస్తావించిన ఎమ్మెల్యే కందుల



అగ్ని న్యూస్,మార్కాపురం: నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలను మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మంత్రి నారాలోకేష్ దృష్టికి తీసుకు వెళ్ళారు.వెనుకబడిన పశ్చిమ ప్రాంతంలోని వెలుగొండ ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేయడంతో పాటు ఆ జలాలను పొదిలి మండలానికి సరఫరా చేయాలని మంత్రి లోకేష్ ను ఎమ్మెల్యే కందుల కోరారు.త్రాగు, సాగు నీటి వనరులు లేని పొదిలి మండలానికి దర్శి సాగర్ కాలువ నుండి పొదిలి పెద్ద చెరువుకు సాగర్ జలాలు నింపి, పొదిలి ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయాలని కోరారు.స్పందించిన ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆయా సమస్యలు త్వరితగతిన పూర్తిచేసి పరిష్కరిస్తానని ఎమ్మెల్యే కందుల కు భరోసా నిచ్చారు.

## షంషీర్ అలీబేగ్ కుమారుని నిశ్చితార్థ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే అన్నా



అగ్ని న్యూస్,మార్కాపురం: ఏ 1 గ్లోబల్ కళాశాల అధినేత,మాజీ ముస్లిం మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్,వైసీపీ నాయకులు మీర్జా షంషీర్ అలీబేగ్ కుమారుని నిశ్చితార్థం వేడుకల్లో మార్కాపురం వైఎస్సార్ సీపీ ఇంచార్జి,మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు పాల్గొన్నారు.అన్నమయ్య జిల్లా రాయచోటిలోని అజయ్ కన్వెన్షన్ హాలులో జరిగిన నిచ్చితార్థ వేడుకల్లో అన్నా రాంబాబు పాల్గొని కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మార్కాపురం మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ,నియోజకవర్గం కు చెందిన పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## వైసిపి కార్యకర్తను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే అన్నా



అగ్ని న్యూస్,గిద్దలూరు: నియోజకవర్గంలోని కొమరోలు మండలం అలసందలపల్లె గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్త భూషణం అనారోగ్యంతో బాధపడుతున్న సంగతి తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు గురువారం నాడు నంద్యాల పట్టణంలోని వారి నివాస గృహానికి వెళ్ళి పరామర్శించారు.ఆయన ఆరోగ్య పరిస్థితి,వైద్య చికిత్సల గురించి అడిగి తెలుసుకున్నారు.

## జడ్ పి పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్


2లో

## ముటుకుల ఎస్ఎస్ ట్యాంకు పరిశీలించిన కలెక్టర్ అన్సారియా

మొదటి పేజి తరువాయి



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం: నియోజకవర్గంలోని పుల్లల చెరువు మండలం ముటుకులలో ఉన్న సమ్మర్ స్టోరేజీ ట్యాంకును జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా గురువారం పరిశీలించారు.ఇక్కడి నుంచి నీటి సరఫరా విధానంపై కలెక్టర్ ఆరాతీశారు.పుల్లలచెరువు మండలంలో 23 గ్రామాలకు ఇదే ప్రధాన నీటి వనరుగా ఉందని జల వనరుల శాఖ అధికారులు తెలిపారు.జిల్లాలో ఎస్ఎస్ ట్యాంకు లను సాగర్ నీటితో నింపడం, వాటిని ప్రజలకు సక్రమంగా సరఫరా చేయడం పట్ల ఇరిగేషన్ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు.

## జడ్ పి పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

మొదటి పేజీ తరువాయి

అగ్ని న్యూస్,పుల్లలచెరువు: మండలంలోని ముటుకుల లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఆకస్మిక తనిఖీ చేశారు.అదనపు తరగతి గదులు, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు.పులిహోరాను స్వయంగా రుచి చూసిన కలెక్టర్ నాణ్యత లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిరోజు వంటలను హెచ్.ఎం. రుచి చూసిన తరువాతే విద్యార్థులకు పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడి, వారితో పుస్తకాలు చదివించి విద్యా ప్రమాణాలను పరిశీలించి డ్రాపౌట్స్ లేకుండా చూడాలని టీచర్లను ఆదేశించారు.విద్యార్థులు, వారికి కేటాయించిన టీచర్ల సంఖ్యపై కలెక్టర్ ఆరా తీశారు.

## ప్రతీ ఒక్కరూ ఆధార్ సేవలు వినియోగించు కోవాలి



- మునిసిపల్ కమిషనర్ కిరణ్

అగ్ని న్యూస్,మార్కాపురం: పట్టణంలోని 17, 18 వ సచివాలయంలో ఆధార్ నవెదాదు కేంద్రాన్ని మున్సిపల్ కమిషనర్ కిరణ్ పరిశీలించి సచివాలయ సిబ్బందికి పలు సూచనలు చేశారు. సచివాలయ పరిధిలోని ప్రతి ఒక్కరూ ఆధార్ సేవలను వినియోగించుకోవాలని కోరారు.



## రైతులకు పశు గ్రాస విత్తనాలు పంపిణీ చేసిన జవ్వాజి

అగ్ని న్యూస్,మార్కాపురం: మండలం లోని దరిమడుగు గ్రామంలో రైతు సేవ కేంద్రంలో గురువారం ప్రభుత్వం నుంచి రైతులకు సరఫరా చేసిన పశు గ్రాస విత్తనాలు పిసి సిక్స్ విత్తనాలను పంపిణీ చేశారు .ఈ సందర్భంగా టిడిపి మండల పార్టీ అధ్యక్షులు జవ్వాజి రామానుజుల రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో ఉన్న రైతులందరూ కూడా ఈ యొక్క అవకాశాన్ని వినియోగించుకోవాలని పశువులకు ఇబ్బందులు లేకుండా పశు గ్రాస విత్తనాలు తీసుకొని పంటను పండించి పశువులకు మేత కు ఇబ్బంది లేకుండా చూసుకోవాలని రైతులకు సూచించారు.ఇడుపూరు గ్రామీణ పశు వైద్యశాల లో పనిచేస్తున్న జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ పి.అనిత మాట్లాడుతూ పశువులకు వచ్చే సీజనల్ వ్యాధులు వాటికి టీకాల గురించి గేదెలు మేతకు వెళ్ళినప్పుడు హైవే రోడ్డు పక్కనే ఉన్న కరెంటు స్తంభాల దగ్గరికి వెళ్లకుండా రైతులకు తగు జాగ్రత్తలు సూచించారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ సహాయకులు అనిల్ నాయక్, దరిమడుగు టిడిపి నాయకులు జవ్వాజి కృష్ణారెడ్డి ,నల్లారెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి ,పల్లెబోయిన ఎర్రయ్య, గుమ్మ రాముడు, గుమ్మ గంగరాజు (డీలర్) గుమ్మ బాలరాజు , కుందుర్తి శంకరాచారి తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రెండ్లీ పోలీస్ కు నిదర్శనం పొదిలి పోలీసులు




- ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించి సమస్యలు తెలుసుకుంటున్న సర్కిల్ ఇన్స్పెక్టర్, ఎస్ఐ

అగ్ని న్యూస్, పొదిలి: మండలం లోని ప్రజలందరూ ఏ సమస్య వచ్చినా మమ్మల్ని సంప్రదించవచ్చని తెలియజేసిన సర్కిల్ ఇన్స్పెక్టర్ మల్లికార్జునరావు ఎస్సై జి కోటయ్య లు తెలిపారు. మండలంలో ప్రతి ఒక్కరు ఐకమత్యంగా ఉండాలని గ్రామ గ్రామాన తిరిగి ప్రజలకి సీఐ, ఎస్ఐ లు అవగాహన కల్పిస్తున్నారు. కొంతమంది నిర్లక్ష్యంగా సమాధానం చెప్తారని ఇప్పుడున్న సీఐ మల్లికార్జునరావు, ఎస్సై జి కోటయ్య లు మా సమస్య వాళ్ల సమస్యగా భావించి పరిష్కరిస్తున్నారని ప్రజలు కొనియాడుతున్నారు.



## అక్కపల్లె లో నీటి సమస్య పరిష్కరించిన అధికారులు

అగ్ని న్యూస్,రాచర్ల:మండలంలోని అక్కపల్లి గ్రామంలో ఏర్పడిన త్రాగునీటి సమస్యను అధికారులు ఎట్టకేలకు గురువారం పరిష్కరించారు. గత మూడు నెలలుగా త్రాగునీరు లేక ఇబ్బంది పడుతున్న గ్రామ ప్రజలు బుధవారం తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై స్పందించిన పంచాయతీ ఇంచార్జ్ కార్యదర్శి వి అనిల్ కుమార్ గురువారం ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేయించి సమస్య పరిష్కరించారు.గ్రామ ప్రజలు కార్యదర్శి అనిల్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి కేవలం 499/- మాత్రమే only soft copy

## విధులు బహిష్కరించిన పారిశుద్ధ్య కార్మికులు



- పట్టణంలో ఎక్కడికక్కడ పేరుకుపోయిన వ్యర్థాలు



అగ్ని న్యూస్,కొమరోలు: మండలంలో 30 నెలలుగా జీతాలు చెల్లించక పోవడంతో వారం రోజుల నుంచి పారిశుద్ధ్య కార్మికులు విధులను బహిష్కరించారు.దీంతో పట్టణంలో ఎక్కడికి అక్కడ చెత్త చదారాలు వ్యర్థాలు పేరుకుపోయాయి.దీంతో ప్రజలు స్థానికంగా సీజనల్ వ్యాధుల బారిన పడుతున్నారు. పారిశుధ్య కార్మికులకు పంచాయతీ సెక్రెటరీ జీతాలు చెల్లించడంలో నిర్లక్ష్యం వహించారని అంతేకాకుండా పంచాయతీలో రికార్డులు మాయం కావడంపై అధికారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.20 రోజుల నుంచి పంచాయతీ సెక్రటరీ విధులకు హాజరుకాకుండా సెలవుపై వెళ్లడంతో ఉన్నత అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు.తక్షణమే విధులకు హాజరు కాకపోతే సస్పెన్షన్ చేస్తామని పంచాయతీ సెక్రటరీని హెచ్చరించారు. ఉన్నతాధికారులు హెచ్చరించిన పంచాయతీ సెక్రటరీ విధులకు హాజరు కాలేదు.పారిశుద్ధ్య కార్మికులకు తక్షణమే జీతాలు చెల్లించాలని కార్మిక, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

## వ్యాధులు వస్తున్నాయి.. మురుగు తొలగించండి




అగ్ని న్యూస్,మార్కాపురం: మండలంలోని మాల్యవంతునిపాడు గ్రామంలో రహదారి అధ్వాన్నంగా మారింది. గ్రామంలో నుంచి వచ్చే మురుగు నీరు వెళ్లే మార్గం లేక ప్రధాన రహదారి పైకి నీరు చేరుతుంది. దీంతో అటుగా వచ్చి వెళ్లే వాహనదారులకు, ప్రజలకు తీవ్ర ఇబ్బందిగా మారింది. మురుగు ఎక్కువగా పేరుకుపోవడం వలన దోమలు సైతం చేరి సీజనల్ వ్యాధులు వస్తున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

## తాగునీటి సమస్య తీర్చాలని కలెక్టర్ ను కోరిన టీడీపీ నాయకులు



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం: మండలంలోని గ్రామాలలో నీటి సమస్యను తీర్చాలని కోరుతూ కలెక్టర్ తమీమ్ అన్సారియా ను యర్రగొండపాలెం మండల టిడిపి అధ్యక్షులు చేకూరి సుబ్బారావు నేతృత్వంలో మిత్రపక్షాల నాయకులు కోరారు. మండలంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని ట్యాంకర్లకు అధికారులు పర్మిషన్ ఇవ్వడం లేదని కలెక్టర్ చొరవ తీసుకొని సమస్య పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. త్వరలోనే తాగు నీటి ట్యాంకర్ల ఏర్పాటుకు కృషి చేస్తానని, తాగునీటి సమస్య లేకుండా చేసేందుకు కృషి చేస్తామని కలెక్టర్ అన్సారియా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కూటమి నాయకులు పాల్గొన్నారు.



## మన కళలు సంస్కృతి సంప్రదాయాల పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి వుండాలి

- వై పాలెం యం ఈ ఓ లు

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం: శిక్షా సప్తాహ (విద్యా వారోత్సవాలలో భాగంగా 4 వ రోజు సాంస్కృతిక దినోత్సవం కార్యక్రమాలు ఆనందోత్సాహాలతో నిర్వహించినట్లు యం ఈ ఓ పి.ఆంజనేయులు తెలిపారు.మండలంలోని మినీ గురుకులం పాఠశాలలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిధి గా హాజరై కార్యక్రమాలు ప్రారంభించారు.విద్యార్థుల వేషధారణలు , విద్యా సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు , గిరిజన ఆచార వ్యవహార నాటికలు , గీతాగానం ,బృందగానం చక్కగా అలరించాయి.ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ వారి వారి ఆచార సంప్రదాయాలు భాష , పండుగలు మొదలైన వాటిపై అవగాహన కలిగి వుండాలన్నారు.ఆధునిక సంస్కృతి ఎంత నేర్చుకున్నా తప్పులేదని, మనకంటూ ప్రత్యేకంగా వున్న సంస్కృతి , ఆచార వ్యవహారాలు మరువరాదన్నారు.పిల్లలు వేషధారణలు వేయటం వలన ఆ నాయకుల మనస్తత్వాలు అలవడి మంచి ప్రయోజకులుగా,మార్గదర్శకులుగా మారే అవకాశం వుంటుందన్నారు.మరో ముఖ్య అతిధి యం ఈ ఓ మల్లూనాయక్ మాట్లాడుతూ విద్యార్థులకు కళల పట్ల , సంస్కృతి పై అవగాహన పెంపొందించాలని తెలియచేశారు.నాటికలు , నృత్యాలు , పాటలు మొదలైన వాటిలలో పాల్గొనటం వలన విద్యార్థులకూ భయం పోతుందని , అలాంటి కార్యక్రమాలు ప్రతీ పాఠశాలలో ఏర్పాటు చేయటం అభినందనీయమన్నారు.ప్రధానోపాధ్యాయులు బయ్యన్న మాట్లాడుతూ విద్యార్థులందరూ చక్కగా పాల్గొన్నారనీ , వారిని ఆ విధంగా తర్ఫీదు చేసిన ఉపాధ్యాయులను అభినందించారు. మండలంలో విద్యా సప్తాహ కార్యక్రమాలు ప్రతీరోజూ చక్కగా నిర్వహిస్తున్న ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బందిని యం ఈ ఓ లు అభినందించారు.మండలంలోని అన్ని పాఠశాలలో చక్కని దేశభక్తి ప్రబోధిత పాటలు , వేషధారణలు , సంస్కృతి సంప్రదాయాలపై కార్యక్రమాలు , వ్యాసరచన , క్విజ్ మొదలైన కార్యక్రమాలు విద్యార్థుల ఆనందోత్సాహాలతో చక్కగా జరిగాయి.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేయండి



అగ్ని న్యూస్, యర్రగొండపాలెం: పశ్చిమ ప్రాంత ఆశాజ్యోతి పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టును ప్రభుత్వం వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియాకు యర్రగొండపాలెం నియోజకవర్గ సీపీఐ సీనియర్ నాయకులు టిసిఎచ్ చెన్నయ్య వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకాశం జిల్లాలోని పశ్చిమ ప్రాంతం తీవ్రమైన కరువు కోరల్లో చిక్కుకొని ఈ ప్రాంత ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పశ్చిమ ప్రాంతంలో వెయ్యి అడుగులు బోరుబావి తవ్వినా చుక్క నీరు పడటం లేదని తెలిపారు. వెలుగొండ ప్రాజెక్టు పూర్తి అయితే ఈ ప్రాంతానికి త్రాగు, సాగు నీరు అందుతాయని తెలిపారు. తమరు రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి కొద్ది రోజులలో నిర్ణయించే తాత్కాలిక బడ్జెట్లో సరిపడా నిధులు కేటాయించే విధంగా కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఆయన వెంట సీపీఐ నాయకులు పాల్గొన్నారు.

## విత్తనాల దుకాణాల ను ఆకస్మిక తనిఖీ చేసిన ఏఓ



అగ్ని న్యూస్, పెద్దారవీడు: మండలంలోని కుంట గ్రామంలో గల పలు ఎరువుల, విత్తనాల దుకాణాలపై అగ్రికల్చర్ ఏవో బుజ్జి బాయి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీలలో భాగంగా దుకాణాల్లోగల పలు రిజిస్టర్లు తనిఖీ చేసి సరిగా ఉన్నాయా లేదా అని చూడడం జరిగినది. అనంతరం డీలర్లతో మాట్లాడుతూ షాప్ నందు విత్తనాలు, పురుగు మందులు కొన్న ప్రతి ఒక్క రైతుకు తప్పనిసరిగా బిల్లు ఇవ్వాలని ఇవ్వకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని డీలర్లను హెచ్చరించారు. అదేవిధంగా షాపుల నందు కొనుగోలు చేసిన ప్రతి ఒక్క రైతు తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని అదేవిధంగా షాపులలో గాని బయట గాని ఏవైనా నకిలీ విత్తనాలు అమ్మినట్లు తెలిసినచో వెంటనే విషయం తెలియజేయాలని రైతులకు సూచించారు. షాపులు నందు శాంపిల్స్ సేకరించడం కూడా జరిగినదని మండల వ్యవసాయ అధికారిని కే.బుజ్జి బాయి తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారితోపాటు షాపు డీలర్లు కొంతమంది రైతులు పాల్గొన్నారు.

## సంక్షేమ హాస్టళ్లలో వసతుల కల్పన కు మంత్రి డోలా హామీ - ఇన్చార్జి గూడూరి



అగ్ని న్యూస్,పెద్దారవీడు : సచివాలయంలోని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి బాల వీరాంజనేయ స్వామిని యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా యర్రగొండపాలెం నియోజకవర్గంలో బాలికల, బాలుర సంక్షేమ హాస్టళ్ల విషయంలో కావాల్సిన అదనపు భవనాలు, మరమ్మతులకు త్వరగతిన చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు. ఈ సందర్భంగా మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి సానుకూలంగా స్పందించి యర్రగొండపాలెం నియోజకవర్గానికి కావలసిన అదనపు భవనాలు మరమ్మతులను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని గూడూరి ఎరిక్షన్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దారవీడు టిడిపి మండల అధ్యక్షుడు మెట్టు శ్రీనివాసరెడ్డి, మాజీ అధ్యక్షులు గొట్టం శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ చంద్రగట్ల నాగేశ్వరావు, దేవరాజు గట్టు ఎంపీటీసీ దండ వెంకటేశ్వర రెడ్డి ఎర్రగొండపాలెం టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## విజయదివస్ ను స్మరిస్తూ అవగాహన ర్యాలీ




అగ్ని న్యూస్, విజయవాడ: కార్గిల్ విజయదివస్ యొక్క ప్రాముఖ్యతను ప్రస్తుత యువతరానికి తెలియజేయాలనే సదుద్దేశంతో విజయవాడ పాయకాపురం పోలీస్ స్టేషన్ నుండి పైపులు రోడ్ సర్కిల్ వరకు బీజెవైఎం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. కార్గిల్ విజయ్ దివస్‌ను జ్ఞప్తికి తెచ్చుకొని ఆ రోజున భారతదేశం కోసం పోరాడి వీరమరణం పొందిన 527 మంది జవాన్లను స్మరణకు తెచ్చుకుని, ఈ విషయాలను సన్నివేశాలతో ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో బీజెవైఎం నాయకులు వంశీకృష్ణ, జీవి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## అద్దె భవనాలలో ఉన్న సచివాలయాలను ప్రభుత్వ భవనాలలో ఏర్పాటు చేయాలి









అగ్ని న్యూస్,గిద్దలూరు:అద్దె భవనాలలో ఉన్న సచివాలయాలను ప్రభుత్వ భవనాలలో ఏర్పాటు చేయాలని ప్రజా సంఘాల కన్వీనర్ ఆవులయ్య కోరారు.నగర పంచాయతీ పరిధిలో 20 వార్డులకు గాను మొత్తం పది సచివాలయాలు అండగా ఇందులో చాలా సచివాలయాలు ప్రైవేటు అద్దె భవనాలలో నడుస్తున్నాయి.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా గణేష్ నగర్, ఏబీఎం పాలెం పరిది లోని సచివాలయాలు స్థానిక బ్యాంక్ ఆఫ్ ఇండియా వద్ద మూడవ అంతస్తులో ఉందని దీనివలన వృద్ధులు ,మహిళలు పనులకు వచ్చినప్పుడు ముఖ్యంగా నిండు గర్భిణీలు , బాలింతలు వ్యాక్సిన్ కొరకు వచ్చినప్పుడు మూడవ అంతస్తు ఎక్కలేక తీవ్రమైన ఇబ్బందులు గురవుతున్నారన్నారు. కొన్ని ప్రైవేటు అద్దె భవనాలలో ఉన్న సచివాలయాలో మౌలిక వసతులు, నీటి సదుపాయాలు వంటివి కూడా సరిగా లేవని ఆయన తెలిపారు. కావున స్థానిక మండల తహసిల్దార్ కార్యాలయ పాత భవనంలో, నగర పంచాయతీ కార్యాలయం వెనుక ఉన్న ఖాళీగా ఉన్న ప్రాథమిక పాఠశాల భవనంలో నల్ల బండ సచివాలయం గణేష్ నగర్, ఏబీఎన్ పాలెం, కోటగడ్డ సచివాలయం ,క్లబ్ రోడ్డు సచివాలయాలను ఏర్పాటు చేయవచ్చని గత ప్రభుత్వ హయాంలో ఉన్న కలెక్టర్, శాసనసభ్యులు పాత ఎంఆర్ఓ ఆఫీస్ లో సచివాలయాలు ఏర్పాటుకు పరిశీలించారని తెలిపారు. ప్రస్తుత అధికారులు, పాలకులు కూడాస్పందించి ప్రజాధనం వృధా కాకుండా అద్దె భవనాలలో ఉన్న సచివాలయాలను ప్రభుత్వ భవనాలలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

## ఇసుక సరఫరా ఇబ్బందులను పరిష్కరించాలి

**- బిజెపి నాయకులు**




అగ్ని న్యూస్,మార్కాపురం: పట్టణంలో భూగర్భ గనుల శాఖ ఏడిని కలిసి ఇసుక సమస్యలపై ఇబ్బంది పడుతున్న వివిధ వృత్తుల వారు,కార్మికుల గురించి బిజెపి నాయకులు రామకృష్ణ, సతీష్, పవన్ లు వివరించారు. ఇసుక సరఫరా పై ప్రభుత్వం సరైన విధానం పాటించాలి అని వారు కోరారు. అధికారుల, ప్రజలకు ఇసుక సరఫరా లో న్యాయం చేయాలని కోరారు.



RK అగ్ని న్యూస్ The Power Of Truth
26 శుక్రవారం , జులై 2024

# ముఖ్యమంత్రి చంద్రబాబు ని కలిసిన ఎరిక్షన్ బాబు



అగ్ని న్యూస్, యర్రగొండపాలెం: అమరావతి సచివాలయంలో సీఎం ఛాంబర్ లో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ని యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా యర్రగొండపాలెం నియోజకవర్గంలోని పలు సమస్యలపై ముఖ్యంగా తాగునీటి సమస్య, సంక్షేమ హాస్టళ్ళు, రోడ్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందించారు. సమస్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సానుకూలంగా స్పందించి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని గూడూరి ఎరిక్షన్ బాబు మీడియాకు తెలిపారు.



# జిల్లాలోని గిరిజనుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి

**- కలెక్టర్ అన్సారియా**

అగ్ని న్యూస్, యర్రగొండపాలెం: జిల్లాలోని గిరిజనుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి పెట్టినట్లు కలెక్టర్.ఏ.తమీమ్ అన్సారియా తెలిపారు. జిల్లా స్థాయిలో పరిష్కారం అయ్యే సమస్యలను సత్వరమే పరిష్కరిస్తామని, రాష్ట్ర స్థాయికి తీసుకు వెళ్లాల్సిన అంశాలను ప్రభుత్వానికి నివేదిస్తామని తెలిపారు. గురువారం యర్రగొండపాలెం మండలం వెంకటాద్రిపాలెం గ్రామ పంచాయతీలోని గిరిజనులహౌ పునరావాసహౌకాలనీని కలెక్టర్ సందర్శించారు. గిరిజనులతో ప్రత్యేకంగా సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.తమ కాలనీకి తాగునీటి సమస్య ఉందని, ప్రస్తుతం సరఫరా చేస్తున్న నీరు సరిపోవటం లేదని ప్రజలు తెలియజేయగా అవసరమైన స్థాయిలో ట్యాంకర్ల ద్వారా సరఫరా చేసేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు. తమకు కేటాయించిన ఆర్.ఓ. ఎఫ్.ఆర్.భూములలో కూడా సాగుకు అవసరమైన నీటి వసతి కల్పించాలని గిరిజనులు కోరగా...బోర్ వేసి నీటి సౌకర్యం కల్పించేలా అటవీ శాఖ అధికారులతో చర్చిస్తామని కలెక్టర్ తెలిపారు. మన జిల్లాలోని ఏడు మండలాల పరిధిలో ఉన్న పి.టి.జి. గిరిజన ప్రాంతాలలో పాఠశాలలు, అంగన్వాడీలు, తాగునీటి కోసం బోర్ వెల్స్, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు ప్రధానమంత్రి జన్ధన్ పథకం కింద చర్యలు చేపడతామని కలెక్టర్ తెలిపారు. ఇందుకోసం ఆయా ఆవాసాల వారీగా గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి తనకు నివేదించాలని ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ రవీంద్రారెడ్డి కి కలెక్టర్ సూచించారు. జిల్లా స్థాయిలో పరిష్కారం అయ్యే సమస్యలను సత్వరంగా పరిష్కరించేందుకు వివిధ శాఖల ఉన్నతాధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి తగిన చర్యలు చేపడతామని కలెక్టర్ తెలిపారు. ఎర్రగొండపాలెం లో గిరిజన హాస్టల్ కావాలని స్థానిక ప్రజలు కోరగా, దీనితో పాటు జిల్లా స్థాయిలో పరిష్కరించలేని ఇలాంటి ఇతర అంశాలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి అవి పరిష్కారం అయ్యేలా చూస్తానని కలెక్టర్ భరోసా ఇచ్చారు. జీవనోపాధి కోసం తమకు 5 ఎకరాల స్థలముతో పాటు ఇంటి స్థలము ఇస్తే కోర్ ప్రాంతం నుంచి మైదాన ప్రాంతంలోకి రావటానికి గిరిజనులు ఇష్టపడుతున్నారని, ఇందుకు గల అవకాశాలను పరిశీలించి చర్యలు తీసుకుంటామని ఆమె ప్రకటించారు.ఈ సందర్భంగా కలెక్టర్ వెంట మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా, డి.ఎల్.డి.ఓ.సాయి కుమార్, ఆర్.డి.టి.స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, స్థానిక అధికారులు, గిరిజన సంఘాల నాయకులు ఉన్నారు.తొలుత పర్యావరణ పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించేలా ఎర్రగొండపాలెంలోని అటవీశాఖ అతిథి గృహంలో కలెక్టర్ ఒక మొక్కను నాటి ప్రజలలో స్ఫూర్తిని నింపారు



# దోర్నాల ఇంచార్జ్ తహసీల్దార్ గా కె. దాస్



అగ్ని న్యూస్,పెద్దదోర్నాల: మండల నూతన ఇంచార్జ్ తహసీల్దార్ గా కె. దాస్ గురువారం నాడు భాద్యతలు చేపట్టారు. ప్రస్తుతం ఇక్కడ పనిచేస్తున్న హమీద్ గత ఎన్నికల సమయం లో నెల్లూరు జిల్లా నుండి వచ్చి ఇక్కడ భాద్యతలు నిర్వహించడం జరిగింది. ఇటీవల జరిగిన బదిలీ లలో హమీద్ నెల్లూరు జిల్లాకు వెళ్ళటం తో ఇక్కడ ఖాళీ ఏర్పడటం తో ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఇంచార్జి తహసీల్దార్ ను నియమించడం జరిగింది. భాద్యతలు చేపట్టిన సందర్భంగా దాస్ మాట్లాడుచు ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సేవలు అందిస్తానని ఆయన తెలిపారు.

# పెద్దదోర్నాల మండలం వి ఆర్ ఏ సంఘం

## నూతన కార్యవర్గం ఏర్పాటు



అగ్ని న్యూస్,దోర్నాల: మండల వి ఆర్ ఏ సంఘం నూతన కార్యవర్గం ను గురువారం నాడు ఎన్నుకున్నారు.వీఆర్ఏల నూతన కమిటీ లో అధ్యక్షులు గా పూర్ణ కంటి యాకోబు, సెక్రటరీ గా గంపల చిన్న గురవయ్య, ట్రెజరర్ గా దూదేకుల పెద్ద కాశయ్య, వైస్ ప్రెసిడెంట్ గా ఇట్టే నారాయణ, అసోసియేట్ ప్రెసిడెంట్ గా భూమిని నాగేశ్వరరావు, జాయింట్ సెక్రటరీ గా తోకల వెంకటేశ్వర్లు అడ్వైజర్లు గా దర్శనం పోలయ్య, సింగా రఘు మెంబర్స్ గా ఎలకపాటి రవి,ఊదర ప్రభుదాసులతో నూతన కమిటీని ఏర్పరచుకున్నారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షులు పూర్ణకంటి యాకోబు మాట్లాడుతూ దశాబ్దాల కాలం నుండి వీఆర్ఏల సమస్యలు ఉన్నాయని సమస్యలపై సమిష్టిగా పోరాడుతామని తెలియజేశారు,ఈ కార్యక్రమంలో మండల పరిధి లోని వీఆర్ఏలు పాల్గొని కమిటీ ఎన్నికలను జయప్రదం చేశారు.






Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)